ప్రజాశక్తి

బుధవారం 9 జులై 2025

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





రహదారులు పరిశీలన

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : ఆత్మకూరు బస్టాండు, రామలింగాపురం అండర్ బ్రిడ్జిల వద్ద దెబ్బతిన్న రోడ్లను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆర్ అండ్ బి, కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్, ఆర్ అండ్ బి విభాగం అధికారులతో కలిసి కమిషనర్ ఆత్మకూరు బస్టాండు, రామలింగాపురం అండర్ బ్రిడ్జివద్ద రోడ్లను మంగళవారం పరిశీలించారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్మోహన్ రావు, ఈఈ రహంతు జానీ, ఆర్ అండ్ బి విభాగం అధికారులు పాల్గొన్నారు.



రహదారులను పరిశీలిస్తున్న కమిషనర్ నందన్

కరేడులో విశాల ప్రజా ఉద్యమం నిర్మిద్దాం

○ప్రభుత్వం ప్రజల పక్షమా... కార్పొరేట్ పక్షమా

○ఒక్క కంపెనీ కోసం... 20 వేల మందిని కష్టపెడుతారా

○సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, పక్కన ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి- కందుకూరు

కరేడు భూసేకరణ విషయంలో ప్రజలు చేస్తున్న పోరాటానికి విశాల ప్రజా ఉద్యమం మద్దతు కూడ కట్టుకొని, ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. కరేడు భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, రైతులు, ప్రజలు, రాజకీయపార్టీలు, ప్రజా సంఘాలు కలిసి పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.కందుకూరులో పర్యటించారు. యుటిఎఫ్ కార్యాలయంలో ముఖ్యనాయకులతో మాట్లాడారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తొత్తులుగా వ్యవహరిస్తున్నా యన్నారు. . బలవంతపు భూసేకరణను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేవలం ఒక కంపెనీ కోసం 20 వేల మంది జీవితాలను పణంగా పెడుతున్నారా అని ప్రశ్నించారు. . ఇది ఏ మాత్రంమూ ఆమోదయోగ్యం కాదన్నారు. కార్పొరేట్ కంపెనీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బ్రోకర్లుగా వ్యవహరిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. కరేడు పంచాయతీలోని అన్ని సామాజిక వర్గాల ప్రజలు బలవంతపు భూసేకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తుంటే ప్రభుత్వం స్పందించదా ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికే సేకరించి , ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను కంపెనీలకు ఇవ్వాలని, పచ్చని పొలాలు పాడు చేసి, ప్రజల జీవనోపాధికి అవసరమైన భూములను ప్రభుత్వం లాగేసుకుంటే వారు ఎలా బతకాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కరేడు రైతులు తమకు న్యాయం చేయాలని 2 వేల మందికి పైగా రోడ్డెక్కి ఉద్యమం చేసినప్పటికీ ప్రభుత్వం స్పందించ చకపోవడం దారుణమన్నారు. గ్రామ సభలో రైతుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా ప్రభుత్వం అడ్డగోలుగా వ్యవహరించిందని ధ్వజమెత్తారు.ఏడాదికి 2 లేదా 3 పంటలు పండే కరేడు లాంటి గ్రామాలలో వద్దని గ్రామ రైతులు సైతం ఏకగ్రీవంగా తీర్మానించినట్లు ఆయన ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. కరేడులో పూర్తిగా వ్యవసాయం, అనుబంధ పంటలపై ఆధారపడి జీవించే నిరుపేద రైతులే అధికంగా ఉన్నారన్నారు. కరేడు రైతులు చేపట్టే ఉద్యమానికి తమ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. . గతంలో సేకరించిన భూముల్లో పరిశ్రమలు ఎక్కడ పెట్టారో చెప్పాలన్నారు. ప్రభుత్వం గతంలో రైతుల నుంచి బలవంతంగా సేకరించిన రెండున్నర లక్షల ఎకరాలలో ఎన్ని పరిశ్రమలు పెట్టారు.. ఎంతమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఆ రెండున్నర లక్షల ఎకరాల భూములన్నీ ఖాళీగానే ఉన్నాయని ఉపాధి పేరుతో ప్రభుత్వం యువతలో భ్రమలు సృష్టిస్తుందని, దేశంలోని యువత ఉపాధి లేక మానవాభివృద్ధిలో మన దేశం 10వ స్థానానికి పడిపోయిందని గుర్తు చేశారు. అభివృద్ధి అంటే ఇదేనా అని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సూటిగా ప్రశ్నించారు. ఇండోసోల్ సోలార్‌కు రూ.1800 కోట్లు.! ఇండోసోల్ సోలార్ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుకు రూ.5180 కోట్ల రూపాయల రాయితీ ఇస్తుం దన్నారు. తొలివిడతగా రూ.1800 కోట్ల ప్రజల సొమ్మును ప్రాజెక్టు నిర్మాణానికి దోచిపెడుతోందని ఆక్షేపించారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె అజయ్ కుమార్, గుడ్లూరు, ఉలవపాడు, కందుకూరు ప్రాంతీయ కమిటీల సిపిఎం కార్యదర్శులు జి.వెంకటేశ్వర్లు, జివిబి కుమార్, ఎస్ఏ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు

నేడు జరగనున్న జాతీయ సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, వి.శ్రీనివారావు అన్నారు. కార్మికులు చేస్తున్న సమ్మె న్యాయమైంది దన్నారు. లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికుల హక్కులను రద్దు చేస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే ప్రభుత్వం, రాయితీలు ఇస్తున్నారు. 13 సంవత్సరాల నుంచి కనీస వేతనం, ఉద్యోగ భద్రత లేకుండా చేసిందని, జీతాలు పెంచడం లేదన్నారు. రాష్ట్రంలో చిన్న చిన్న కార్మికులు తక్కువ వేతనాలతో జీవనం సాగిస్తుందని, ప్రభుత్వం కనీసం చర్చకు పిలవలేనని, ప్రభుత్వం ఎవరి పక్షాన ఉందో చెప్పాలన్నారు. సమ్మెకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, ప్రజలు,కార్మికులు మద్దతు తెలపాలని కోరారు.

స్వర్ణాల చెరువు జనసంద్రం..

మూడో రోజు కొనసాగిన రొట్టెల పండుగ - సుమారు 4 లక్షల మందికి పైగా యాత్రికులు రాక

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగకు మూడో రోజు యాత్రికులు పోటేత్తారు. మంగళవారం సుమారు నాలుగులక్షల మందికి పైగా భక్తులు దర్గాను దర్శించుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఎండ బాగా వున్నప్పటికీ భక్తుల రద్దీ కొనసాగింది. ఇప్పటివరకు 10 లక్షలకు పైగా యాత్రికులు రొట్టెల పండుగకు విచ్చేసినట్లు అధికారులు అంచనా వేశారు. దేశం నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ మున్సిపల్ కమిషనర్ నందన్ ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అన్ని చర్యలు చేపట్టడంతో భక్తులందరూ సజావుగా దర్గాను దర్శించుకుని, రొట్టెలు మార్చుకు న్నారు. యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేసు _న్నారు. కోర్కెలు తీరిన వారు రొట్టెలను వదలడం... కోర్కెలతో వచ్చిన వారు ఆ రొట్టెలను స్వీకరించడం వంటి దశ్యాలతో స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి. ఉద్యోగం వివాహం సంతాన రొట్టెల కు డిమాండ్ పెరిగింది. జిల్లా యంత్రాంగం పటిష్టంగా చేపట్టిన ఏర్పాట్ల పట్ల యాత్రికులుసంతప్తి వ్యక్తం చేస్తున్నారు.



క్యూలో ఉన్న యాత్రికులు

ప్రశాంతిరెడ్డికి భారీ మద్దతు

కోవూరు, నెల్లూరులో ర్యాలీలు -టిడిపి, జనసేన, బిజెపి మద్దతు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ప్రశాంతిరెడ్డికి రాష్ట్ర, జిల్లా వ్యాపితంగా బారీగా మద్దతు పలికారు. డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మంత్రి పి.నారాయణ, వేరు వేరు ప్రకటనలో ఖండించారు. వైసిపి మహిళలంటే గౌరవం లేదని, అందుకే అప్పుడు, ఇప్పుడు అవమానపరుస్తున్నారన్నారు. జిల్లాలోని ఎంఎల్ఎలు, ఆపార్టీ ముఖ్యనాయకులు తీవ్రంగా ఖండించారు. ఎంఎల్ఎలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కావ్య కృష్ణారెడ్డి, ఎంఎల్‌సి, బీద రవిచంద్ర, జనసేన నాయకులు అజయ్‌కుమార్, నూనె మల్లికార్జున యాదవ్‌తోపాటు పలువురు నాయకులు ప్రశాంతిరెడ్డికి మద్దతుగా నిలిచారు. కోవూరు పట్టంలోని ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు రూరల్ నియోజకర్గ టిడిపి మహిళా నాయకులు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు.



భారీ ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

నేడు జాతీయ సమ్మె

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల ఐక్య వేదిక అద్వర్యంలో నేడు దేశవ్యాపితంగా సమ్మె నిర్వహిస్తున్నారు. సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, ఎఎఫ్‌టియు, వైఎస్ఆర్‌టియు సంఘాలు సమ్మెలో పాల్గోనున్నారు. వామపక్షపార్టీలు మద్దతు తెలిపాయి. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మిక హక్కులు కాపాడాలని, రైతులకు మూడు నల్ల చట్టాలు రద్దు చేయాలని, పలు రకాల డిమాండ్లతో సమ్మెలో పాల్గోననున్నారు. బ్యాంక్‌లు, ఎల్ఐసి, పోస్టల్, సమ్మెలో పాల్గోనున్నారు. ఆర్‌డిసి కార్మికులు నల్లబ్యాడ్జిల ధరించి నిరసన తెలపనున్నారు. విధ్యుత్ కార్మికులు విధ్యుత్ భవన్ వద్ద దర్నా చేయనున్నారు. కార్మికులు నేడు ఉదయం 10 గంటలకు నగరంలోని ఎబిఎం కాంపౌండ్ నుంచి కూరగాయల మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహిస్తారని కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని సిఐటియు ప్రధాన కార్యదర్శి కె. అజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

వైద్య సిబ్బందికి సూచనలు

ప్రజాశక్తి -సైదాపురం : సైదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రయిం మంగళవారం ఆశ డే సందర్భంగా పిహెచ్‌సి పరిధిలోని ఆశా వర్కర్లకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డాక్టర్ శ్రావణి ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలకసూచనలు చేశారు. గర్భిణులను గుర్తించి వారికి సరైన సేవలందించాలన్నారు..హెల్త్ సూపర్వైజర్ పద్మ, ఎఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి లు ఆశ,ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఉండవల్లి శ్రీదేవి రాక

-నెల్లూరు : రాష్ట్ర మాదిగ సంక్షేమ కార్పొరేషన్ చైర్ పర్సన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి నేడు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా సాంఘిక సంక్షేమ కోపరేటివ్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10:00 గంటలకు కావలి చేరుకుంటారన్నారు. అక్కడ నుండి కార్ ర్యాలీగా 11 గంటలకు నెల్లూరులోని పినాకిని గెస్ట్ హౌస్ ప్రక్కన ఉన్న జిల్లా సాంఘిక సంక్షేమ కోపరేటివ్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాల యానికి చేరుకుంటుందన్నారు.

కార్పొరేషన్ సిబ్బంది సేవలు

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు బారాషహీద్ రొట్టెల పండుగను పురస్కరించుకొని దర్గా ప్రాంగణం లో పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలో మూడో రోజైన మంగళవారం షిఫ్టులవారీగా సిబ్బందితో బ్లీచింగ్ చల్లించామని కమీషనర్ నందన్ తెలిపారు.. ఘాట్ సమీపంలోని షవర్ల ప్రాంతంలో నీరు అనుక్షణం భక్తులకు అందుబాటులో ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు.

నేడు పేరెంట్ -టీచర్ మీటింగ్

ప్రజాశక్తి -నెల్లూరు :నేడు జిల్లా వ్యాప్తంగా జరిగే మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లుగా జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్ బాలాజీ రావు తెలిపారు. మంగళవారం డిఇఒ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని 3422 పాఠశాలల్లో ఉత్సా హభరిత వాతావరణంలో పేరెంట్ టీచర్ సమావేశాలు నిర్వహిం చేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఎప్పటికప్పుడు తగు ఆదేశాలు అందజేస్తున్నారన్నారు.

ప్రసన్నకుమార్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి : జనసేన

నెల్లూరు కార్పొరేషన్ : సభ్య సమాజం తలదించుకునేలా ఒక మహిళ ఎమ్మెల్యే పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కొవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని టిడ్కో చైర్మన్ జనసేన పార్టీ నెల్లూరు సమన్వయకర్త వేములపాటి అజయ్ కుమార్ అధికారులను కోరారు. తమ గతం ఎంతో ఘనత అని చెప్పుకుంటున్న మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి ఒక మహిళా ఎంఎల్‌శ్రీ పట్ల అసభ్యకరమైన పదజాలంతో దూషించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. దిగజారుడు రాజకీయాలు చేయొద్దని వైసిపికి హితవు పలికారు. జనసేన సీనియర్ నేత నూనె మల్లికార్జున యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గంధమహోత్సవం

ప్రజాశక్తి -నెల్లూరు :రొట్టెల పండుగలో ముఖ్యమైన ఘట్టమైన గంధమహోత్సవం పోలీసు బందోబస్త్ నడుమ ఆదివారం అర్ధరాత్రి వైభవంగా ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, పోలీసు బందోబస్త్ ను ఎస్ పి జి.కృష్ణకాంత్ స్వయంగా పరిశీలించారు. ట్రాఫిక్, రద్దీ, అత్యసర సమ యాలలో వినియోగించుకునేలా స్ట్రైకింగ్ ఫోర్స్, కంటిన్ జెన్సీ 200 మంది సిబ్బందితో ఏర్పాటు చేశారు.

ప్రసన్నను ప్రజా జీవితం నుంచి బహిష్కరించండి

-ఆ దాడితో నాకు సంబంధం లేదు..

-ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :రాజకీయంగా ఎదుర్కోలేక మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి తనను అసభ్య పదజాలంతో దూషించారని, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా ఎస్‌పి కార్యాలయానికి వెళ్లి ఆమె అడిషనల్ ఎస్ పి సిహెచ్ సౌజన్యని కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ప్రసన్న ఆధ్వర్యంలో జరిగిన గ్రావెల్ దోపిడీ, అవినీతి అక్రమాల గురించి మాట్లాడుతుంటే మహిళ ఎమ్మెల్యే అని కూడా చూడకుండా సభ్య సమాజం తలదించుకునేలా నోరు పారేసుకుంటున్న ప్రసన్నను మహిళా సమాజం క్షమించదన్నారు. నీ అవినీతి అక్రమాలు ఇక చెల్లవంటూ కోవూరు ప్రజానీకం ఛీ కొట్టి శాశ్వతంగా ప్రజా జీవితం నుంచి వెలివేశారన్నారు. సంస్కార రహితంగా మాట్లాడే ప్రసన్న పై చట్టపరంగా ఎదుర్కొంటానన్నారు. నా వ్యక్తి గత జీవితాన్ని , భర్తను కించపరిచేలా మాట్లాడారని, తమకు జిల్లాంతటా అభి మానులున్నారన్నారు. ఆయన ఇంటిపై జరిగిన దాడిలో తనకు గాని, తన భర్తకు గాని ఎలాంటి సంబంధమూ లేదన్నారు. ఆదాడిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ఎవరో చేసిన తప్పులను తమపై రుద్దేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, టిడిపి మహిళా అధ్యక్షురాలు పనబాక భూ లక్ష్మి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి, వేగూరు సర్పంచ్ కరేటి అమరావతి తదితరులున్నారు.



ఎఎస్‌పికి ఫిర్యాదు చేస్తున్న ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

నన్ను హత్య చేయించడానికి కుట్ర చేశారు..

-నా వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా..

-మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తనపై కొద్దిరోజులుగా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, పర్సంటేజీల ప్రసన్న అంటూ హేళన చేస్తుందని, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో తాము చేసిన అభివృద్ధి పనులను తాము చేసినట్లు ప్రచారం చేసు కుంటుందని, ఆమెకు రాజకీయ అవగాహన లేదన్నారు. ఇదే విషయాన్ని అనేక సార్లు చెప్పానని, సోమవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో తాను కొన్ని వ్యాఖ్యలు చేశానని, ఇప్పటికీ వాటికి కట్టుబడి ఉన్నార న్నారు. మాగుంట లేవుట్‌లోనూ ఆమె పట్టుబడిం దన్నారు. రాజకీ యంగా విమర్శలు చేయాలని, ఇంట్లో మా తల్లి, ఇతర మహిళలు ఉంటే గుండాలు, రౌడీలకు మందు పోయించి తన ఇంటిపైకి దాడికి వచ్చారన్నారు. ఒక వేళ తాను ఇంట్లో ఉండుంటే హత్యచేసేందుకు సిద్ధమై వచ్చారన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి పథకం వేశారని విమర్శించారు. పోలీసులకు ఫిర్యాదు చేశానని, న్యాయం చేస్తారని ఆశిస్తున్నానన్నారు. ఆయనకు ఎంపి మిధున్‌రెడ్డి, మాజీ అనిల్‌కుమార్‌యాదవ్, ఎంఎల్‌సి పి. చంద్రశేఖర్‌రెడ్డి , మేరిగ మురళి, మాజీ ఎంఎల్ఎ సంజీవయ్య మద్దతుగా నిలిచారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

రాజకీయాలు హుందాగా ఉండాలి

కోవూరు సంఘటనకు సిపిఎం ఖండన

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాజకీయాలకు నెల్లూరు జిల్లా పెట్టిందని పేరని, ఎందరో గొప్ప రాజకీయ నేతలు ఇక్కడ నుంచే వచ్చారన్నారు. కోవూరు నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతోన్న రాజకీయ పరిణామాల చూస్తే దిగజారిపోతున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. కోవూరు వరుస సంఘటలను ఆయన తీవ్రంగా ఖండిం చారు. సీనియర్ నాయకులు, మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రస్తుత ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఒక మహిళా ప్రజా ప్రతినిధిపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం సభ్యసమాజం క్షమించదన్నారు. కోవూరు ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి లేదా ఆపార్టీ నాయకులు ప్రసన్నకుమార్‌రెడ్డి కేసు పెట్టి, చట్టపరమైన చర్యలు తీసుకోడానికి అవకాశం ఉందన్నారు. అలా కాకుండా ఇళ్లపై దాడుల చేయడం మంచి సాంప్రదాయం కాదన్నారు. నెల్లూరు జిల్లాలో ఇలాంటి రాజకీయాలు ఎప్పుడు చూడలేదని, భవిష్యత్తు రాజకీయాలకు ఇది చెరగని మచ్చలా ఉంటుందన్నారు. ఈ సంఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. రాజకీయాల్లో నాయకులు హుందాగా ఉంచాలని హితవు పలికారు.

ఇంటర్ అడ్మిషన్ల గడువు పెంపు

ప్రజాశక్తి -కందుకూరు :టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కందుకూరులో ఇంటర్మీడియట్ మొదటి ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి వివిధ గ్రూపులకు అడ్మిషన్లకు గడువు తేదీని ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి ఈనెల 31వ తేదీ వరకు గడువు పెంచినట్లు కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహిళలు అభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి -కందుకూరు

కందుకూరు పట్టణంలోని మహిళల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసేలా బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈడబ్ల్యూఎస్ వర్గాల కోసం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని కందుకూరు మున్సిపల్ కమీషనర్ కె అనూష మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళలతో ఆమె ఆప్యాయంగా మాట్లాడారు.కమీషనర్ అనూష శిక్షణ కేంద్రాన్ని సందర్శించి తమ సమస్యలను స్వయంగా వినడం పట్ల మహిళలు అంతులేని సంతోషం వ్యక్తం చేశారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు

చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం.. అనే నినాదంతో మేక్ ఏ చేంజ్ సొసైటీ కందుకూరు వారి సహకారంతో మంగళవారం కందుకూరు మండలం మాల్యాద్రి కాలనీలోని ప్రభుత్వ పాఠశాల మరియు విక్కిరాల పేటలోని హెచ్.పి. పాఠశాలలోని విద్యార్థులకు ప్లేట్లు, వాటర్ బాటిల్స్, నోటు పుస్తకములు,బోధనా సామాగ్రిని అందజేశారు. రవ్వా శ్రీనివాసులు మాట్లాడారు.మేక్ ఏ చేంజ్ సొసైటీ సభ్యులు పి.గౌతమ్ శివ తేజ, స్రవంతి, మాల్యాద్రి కాలనీ ఉపాధ్యాయురాలు జె. పద్మ, విక్కిరాలపేట ఉపాధ్యాయులు షేక్. బడే సాహెబ్ పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ వలంటీర్ల సేవలు

ప్రజాశక్తి -నెల్లూరు : బారాషాహీద్ రొట్టెల పండగలో మూడవరోజు మంగళవారం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎంసీ నెంబర్ దాసరి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో క్లీన్ ఆంధ్ర - స్వచ్ఛ దర్గా కార్యక్రమం నిర్వహించారు మాజీ ఐ.ఆర్.సి.ఎస్ చైర్మన్ అన్నదాత వెంకట సుబ్రహ్మణ్యం, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, జిల్లా పి.హెచ్.పి నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు ఉన్నారు.

ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదు : ఇంటూరి

ప్రజాశక్తి -కందుకూరు :కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైసిపి నేత ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన దిగజారుడు వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. మహిళలపై ఇలాంటి సంస్కారహీన వ్యాఖ్యలు తగవు అన్నారు.సమాజానికి సేవ చేస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని చురగొన్న మహిళా నాయకురాలిపై అసభ్యంగా మాట్లాడటం ఆక్షేపణీయమన్నారు. ఇది వ్యక్తిగత దూషణ మాత్రమే కాదు. ఇది మహిళల గౌరవంపై జరిగిన దాడిగా అభివర్ణించారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి


ప్రజాశక్తి -గుడ్లూరు : నేడు జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు కోరారు. గుడ్లూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన సమావేశంలో అన్ని వర్గాల ఉద్యోగులు పాల్గొని సమ్మె విజయవంతం చేయాలని సిపిఎం గుడ్లూరు మండల కన్వీనర్ జి వెంకటేశ్వర్లు కోరారు. సిపిఎం కార్యదర్శి కే వెంకయ్య జి మల్లికార్జున మహిళా సంఘం నాయకురాలు రాజ్యం శ్రీనివాసులు రెడ్డి సిఐటియు నాయకులు బాల్ కోటయ్య సీనియర్ సిపిఎం నాయకులు మద్దిశెట్టి జాలయ్య ఉన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలంలోని నరసాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గ్రామంలో స్టడీ మెటీరియల్, సన్మాన కార్యక్రమం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి.శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఇదే పాఠశాలలో గత ఎనిమిదేళ్లుగా ప్రధానో పాధ్యాయులుగా పాఠశాల, విద్యార్థుల అభివద్ధికి అంకిత భావంతో సేవలందించిన కిలారి వెంకటేశ్వర్లు సదరు పాఠశాల విద్యార్థులకు రూ. విలువచేసే స్టడీ మెటీరియల్ బహూకరించారు.కిలారు వెంకటేశ్వర్లును సన్మానించారు.

ఇంటింటికి టిడిపి

గుడ్లూరు రూరల్ : ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలమేరకు గుడ్లూరు మండలంలోని గుండ్ల పాలెం గ్రామపం చాయతిలో ఇంటింటికి టిడిపి కార్యక్రమం నిర్వహించారు. ఆ పార్టీ గుడ్లూరు మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గ్రామపార్టీ అధ్యక్షులు, జొన్నలగడ్డ రమేష్ బాబు క్లస్టర్ ఇంచార్జిలు, ఉమ్మినేని సుబ్బారావు, చిత్తారి మల్లికార్జున, గ్రామ నాయకులు బబ్బూరి నాగేశ్వరరావు, చౌటూరి చెంచయ్య, రమేష్, పిగిలి వెంకట నరసింహం, పద్మ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మేకల మాల్యాద్రి పాల్గొన్నారు.



గుడ్లూరు మండలంలో..

కందుకూరు : నియోజకవర్గ, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ యూనిట్ బూత్ లెవెల్ మరియు గ్రామం వార్డు అధ్యక్షులు, నాయకులు మంగళవారం ఇంటింటికి టిడిపి కార్యక్రమం నిర్వహించారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వం యొక్క ఏడాది పాలనపై సంతప్తి, విశ్వాసం స్పష్టంగా కనిపించిందని వెల్లడించారు. మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జనం మెచ్చిన నేత అని విజయ డెయిరీ మాజీ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి పే ర్కొన్నారు. మంగళవారం తోటపల్లిగూడూరు లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. వైసీపీ మండల కన్వీనర్ ఉప్పు ల శంకరయ్య గౌడ్ అధ్యక్షతన జరి గిన వైఎస్ఆర్ జయంతి వేడుకల్లో సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మాజీ కన్వీనర్ టంగుటూరు పద్మనాభ రె డ్డి, ఏఎంసి మాజీ డై రెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, చి ల్లకూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి, జెడ్పి టిసి శేషమ్మ, ఎంబేటీ సంధ్యారాణి, తిరుపతయ్య, మాజీ జెడ్పిటిసి చి రంజీవి గౌడ్, ఎంపీటీసీ రాయపు శ్రీ నివాసులు ఉన్నారు.

ప్రజాశక్తి -గుడ్లూరు : వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆసియాల కోసం ఆయన బాటలో అందరూ నడవాలని కందుకూరు వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ కోరారు. గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు మండల వైసీపీ కన్వీనర్ కాపులూరి కష్ణ యాదవ్ రామాల మాధవరెడ్డి గాజుల కిషోర్ చిట్యాల రవీంద్ర కే పుల్లారెడ్డి ఉన్నారు.

ప్రజాశక్తి - సైదాపురం : సైదాపురం వైసిపి మండల అధ్యక్షుడు మన్నారపు రవికుమార్ యాదవ్, ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్త లతో కలిసి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ శారదా, ఉపసర్పంచ్ బోలిగర్ల శివకుమార్ యాదవ్, మల్లారపు పెంచలయ్య, అబ్బిరాజు, యోగిరాజు, మోహన్ రావు,మండలంలోని పలు గ్రామాలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం : మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని మండల కేంద్రమైన లింగసముద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.వైసీపీ మండల అధ్యక్షులు నోటి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం స్థానిక వైసీపీ కార్యాలయం నుండి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి విగ్రహానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన కేకును కట్ చేశారు. వైసీపీ మండల అధ్యక్షులు నోటి వెంకటేశ్వర రెడ్డి, ఎంపిపి పెన్నా కష్ణయ్య, జిల్లా ట్రెజరీ సెక్రెటరీ పిచ్చపాటి తిరుపతిరెడ్డి,సర్పంచులు వంటేల శ్రీనివాసులు,పేలపల్లి మహేష్ బాబు, డబ్బుగొట్టు మల్లికార్జున,కో ఆప్షన్ సభ్యులు షేక్ షఫీ, మండల మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ షరీఫ్,వైసిపి నాయకులు కేశం రెడ్డి కృష్ణారెడ్డి ఉన్నారు.



లింగసముద్రంలో..

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :స్థానిక వైసిపి కార్యాలయంలో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలు నాయకులు ఒకరికొకరు తినిపించుకున్నారు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు అనుమల లక్ష్మీ నరసింహ మాట్ల డారు. మండల వైసిపి అధ్యక్షులు అనుమూల లక్ష్మీనరసింహం నాయకులు కాకు వెంకటస్వామి నల్లమోతు చంద్రమౌళి నాగిరెడ్డి శివరామిరెడ్డి ఉన్నారు.



వలేటివారిపాలెంలో..

యానాదులకు పక్కా ఇళ్లు కట్టించాలి

ప్రజాశక్తి-కావలి

యానాదులకు పక్కా ఇళ్ల కట్టించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. మంగళవారం ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులుఎస్.మల్లి మాట్లాడుతూ కావలి డివిజన్‌లో కట్లకింద, పుట్ల కింద, చెట్ల కింద నివశిస్తున్న యానాదులు ఉన్నా రన్నారు. వారిలో జగనన్న ఇల్లు రాని వారు 250మంది వరకు న్నారని తెలిపారు. బుడంగుంటయానాది కాలనీలో 20 సంవత్సరాలుగా యానాదులు నివసిస్తున్నాచెరువు పోరంబోకు అని ఇప్పటి వరకు ఇళ్ళు మంజూరు కాలేదన్నారు. గుడిసెల్లో ఉన్న యానాదులకు పక్కా గృహాలు కట్టించకుంటే వారు వర్షాలకు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందిం చాలన్నారు. ఆర్‌డిఓ మాట్లాడుతూ చెరువుల పక్కన, గట్ల పక్కన నివసిస్తున్న వారిని పరిశీలించి ప్రతి ఒక్కరికి పక్కా గృహాలు మంజూరు చేయిస్తామని చంద్రన్నకాలనీ ఏర్పాటుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు.చలంచర్ల లక్ష్మయ్య, కత్తిప్రభాకర్, చౌటూరిప్రభావతి,ఇంకాఅనేకమంది యానాదులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-అనంతసాగరం:ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల మహాసభ జరిగింది.ఈ మహాసభకు ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ పాల్గొని మాట్లాడుతూ ఆశ వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారికి కనీ వేతనం రూ 26 వేలు ఇవ్వాలని కోరారు. అనంతరం నూతన ఆశ వర్కర్స్ యూనియన్ ను11 మంది తో మండల కమిటీని ఏర్పాటు చేశారు.ఆశ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గా అన్వర్ బాషా అధ్యక్షులుగా దానం జ్యోతి.కార్యదర్శి గా వసంత, కోశాధికారి గా అన్వర్ జాన్, ఉపాధ్యక్షులుగా వర లక్ష్మీ, సహాయకార్యదర్శి గా కమలమ్మ ఎన్నుకున్నారు.ఈ మహాసభలో సిఐటీయూ మండల కార్యదర్శి అన్వర్ బాషా,ఆశ వర్కర్ లు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

ప్రజాశక్తి-కొడవలూరు :ప్రకృతి వ్యవసాయం రైతులకు ఎంతో లాభదాయకమని రసాయనిక ఎరువులను వాడాల్సిన అవసరం ఉండదని వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజకుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కొడవలూరు లోని వెలుగు కార్యాలయంలో కోవూరు సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో పనిచేస్తున్న ప్రకృతి వ్యవసాయ కో ఆర్డినేటర్లు సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో 50వేల మంది రైతులు 80వేల ఎకరాల్లో వ్యవసాయం చేపట్టేందుకు అనుకూలంగా ఉందన అంశాన్ని గుర్తించామన్నారు.కార్యక్రమంలో ఏడిఏ శివ నాయక్ ఏవో ప్రతాప్ , అడిషనల్ డీపీఎం మునిరత్నం, ఎన్ ఎఫ్ ఏ చంద్ర, శాస్త్రవేత్త రవిచంద్ర, కోటి, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-బిట్రగుంట: జువ్వలదిన్నె గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని బోగోలు మండలం సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో భూగోళ మండల సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య ,మండల సి,ఐ,టి,యు ,కార్యదర్శి చల్ల నరహరి మాట్లాడుతూ బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలో చుట్టు పక్కల సుమారు 17 గ్రామాలు ఉన్నాయన్నారు. గ్రామాలలోసుమారు 5000 మందికి ప్రజలు నివసిస్తున్నారని తెలిపారు. జువ్వల దిన్నె గ్రామం చుట్టుపక్కన నివసిస్తున్న గ్రామ ప్రజలకు ఆరోగ్యపరమైన ఇబ్బంది కలిగినప్పుడు వైద్యం కోసం అల్లూరికి గాని బోగోలుకు గాని కావలి గాని వెళ్లవలసిన పరిస్థితి ఉందని తెలిపారు.కలెక్టర్, కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి దృష్టి పెట్టి పి ,హెచ్, సి సెంటర్ జువ్వల దిన్నె గ్రామంలో ఏర్పాటు చేసి చుట్టుపక్కన నివసిస్తున్న మత్స్యకార ప్రజలను ఆరోగ్య ఇబ్బందులను కాపాడాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో బోగోలు మండలం భవన నిర్మాణ కార్మికుల అధ్యక్షులు టి, సీనయ్య, సిపిఎం సీనియర్ నాయకులు పొట్లూరి శ్రీనివాసులు, రామయ్య, ఎస్.కె అన్వర్ బాషా, ఎస్.కె ,బాదుల్లా పాల్గొన్నారు.

మెడికల్ షాపు యజమానులపై ఫిర్యాదు

ప్రజాశక్తి-కలిగిరి :స్థానిక మెడికల్ షాపు యజమానీ ఆర్ ఎం పి గా స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల కు పిర్యాదు అందింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సూచనలు మేరకు కలిగిరి గ్రామము లో ఉన్న గన్విక శ్రీ మెడికల్ అండ్ ఫ్యాన్సీ వారి షాపు ను కలిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ గీతా రెడ్డి పరిశీలించారు.మెడికల్ షాపు యాజమాన్యం వారి తో మీరు మీ షాప్ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నారని పిర్యాదు వచ్చిందని, మీరు వైద్యం చేయడానికి అర్హత లేదన్నారు.

లక్ష్యాలను నూరు శాతం పూర్తి చేయాలి

ప్రజాశక్తి - ఉదయగిరి :వైద్య సిబ్బంది తమకు కేటాయించిన లక్ష్యాలను నూరు శాతం పూర్తి చేయాలని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ శివకల్పన తెలిపారు. స్థానిక పాత సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సహాయకులతో ఆశాడే సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రజలకు అందించిన వైద్య సేవలకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఆశాలు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం డిపిఎమ్ఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ లెప్రసీ వ్యాధిగ్రస్తుల గుర్తింపు, వైద్య సేవల విషయాలపై పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శివకుమారి, హెచ్ ఇ వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు చెన్నయ్య, అంకమ్మ పాల్గొన్నారు.

తల్లికి వందనం అందని వారు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం విద్యార్థులకు అందజేస్తున్న నగదు కోసం ఆప్షన్ లేక నిరాశగా ఉన్న తల్లులు సచివాలయంలో గ్రీవెన్స్ లో సంబంధిత సమస్యను దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ అప్పాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మంగళవారం మాట్లాడుతూ గతంలో రేషన్ కార్డ్ మ్యాపింగ్ లో పెన్షనర్లు ఉద్యోగులు ఉండడం వల్ల కొంతమంది తల్లులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం అందలేదని వారికోసం సచివాలయ సిబ్బందితో సమావేశమై ఇంతవరకు గ్రీవెన్స్ లో దరఖాస్తు చేసుకోని వారికోసం మరలా అవకాశం కల్పిస్తున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ కు పంపి అనుమతులను కోరుతామన్నారు. సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లకు తగిన సూచనలను చేసి దరఖాస్తులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

.చెర్లో ఎడవల్లిలో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:మండలంలోని చెర్లో ఎడవల్లి , మురుగళ్ల గ్రామాల రైతు సేవా కేంద్రాలలో మండల వ్యవసాయ అధికారి కిషోర్ బాబు ఆధ్వర్యంలో ఖరీఫ్ 2025 సీజన్ లను సాగు చేస్తున్న ప్రతి కౌలు రైతు తప్పనిసరిగా పంట సాగుదారులను హక్కు పత్రం సంబంధిత సచివాలయ గ్రామ రెవెన్యూ అధికారి వీఆర్వో పొందాలని సూచించారు. అనంతరం వరి నాటిన పొలాలను పరిశీలించి రైతులకు తగిన సూచనలు ఇచ్చారు.

గుర్తింపు కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట: ప్రజాసత్తా ఆధ్వర్యంలో బోగోలు మండల మహిళా కమిటీ నాయకులకు ప్రజాసత్తా వ్యవస్థాపక, జాతీయ అధ్యక్షులు పులగర శోభనబాబు అధ్యక్షుతన మంగళవారం ప్రజాసత్తా గుర్తింపు కార్డులను బోగోలు మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో బోగోలు మండల విద్యాశాఖాధికారి ఎం.విజయమ్మ అందజేశారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా 2004 నుండి అన్ని వర్గాల మహిళలకు కుల, మత,వర్గ, రాజకీయాలకు అతీతంగా పలు సేవలు అందించడంఅభినందనీయంఅన్నారు.కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు పందిళ్ళ సునీత, వేదగిరి సుహాసిని, కార్యదర్శిశ్రిప్రియ, బిజ్జం.పద్మకో-కన్వీనర్ అమ్ములు, చింతల దయాకర్ పాల్గొన్నారు.

పాశం రాజయ్య మృతి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం:బుచ్చిరెడ్డిపాళెం మండల (సిఐటియు)ఆటో యూనియన్ అధ్యక్షులు పాశం రాజయ్య మృతిచెందాడు. ఆయన అంత్యక్రియల్లో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోలగట్ల సురేష్, మారుబోయిన వెంకట రాజు, సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్ మునీర్ అహ్మద్, చల్లకొలుసు మల్లికార్జున మంగళవారం నివాళులర్పించారు. అనంతరం జొన్నవాడ గ్రామంలోని ఆయన నివాసం వద్ద భౌతికకాయంపై యూనియన్ జెండా కప్పి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాజయ్య యూనియన్ అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు.కార్యక్రమంలో జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షులు ముత్యాల గురునాథం, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, ప్రజాసంఘాల నాయకులు పోతంశెట్టి శ్రీనివాసులు, నన్నం మాధవయ్య, మద్ది శెట్టి సురేష్, తంబి రమణయ్య, కంది పట్టు వెంకటరమణయ్య ఆటో యూనియన్ నాయకులు రాదయ్య, మల్లికార్జున, మాల్యాద్రి, రమేష్, సునీల్ మరియు ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

నల్లపురెడ్డి ప్రసన్నను అరెస్టు చేయాలి



కోవూరులో నినాదాలు చేస్తున్న మహిళలు



బుచ్చిలో దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- కోవూరు

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై కోవూరు నియోజకవర్గ మహిళాలోకం భగ్గుమంది. ఈ మేరకు మంగళవారం ఉదయం స్థానిక ఆంజనేయ స్వామి గుడి ప్రాంతంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాల నుంచి వేలాదిగా మహిళలు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడి నుంచి స్థానిక తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ కార్యక్రమం చేపట్టడమే కాకుండా ప్లకార్డులు పట్టుకుని ప్రసన్నకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి అభివద్ధి, సంక్షేమం తప్ప నీచ రాజకీయాలు తెలియవన్నారు. కోవూరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివద్ధి పథంలో పయనింపజేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని.. మాజీ ఎమ్మెల్యే ప్రసన్న పత్రికల్లో రాయలేని భాషను మాట్లాడడం నీచ సంస్కృతికి నిదర్శనమన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో తమవంతుగా సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న వేమిరెడ్డి దంపతులకు ఇటువంటి చౌకబారు విమర్శలు చేయడం మాజీ ఎమ్మెల్యేకు తగదన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు మరలా చేస్తే పరిస్థితి తీవ్రంగా ఉంటుందని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈర్యాలీలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని టీడీపీ నేతలు జెట్టి రాజగోపాల్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, పూండ్ల, అచ్యుత్ రెడ్డి, పాశం శ్రీహరిరెడ్డి, ఇంతా మల్లారెడ్డి, కొల్లారెడ్డి సుధాకరరెడ్డి, సునీల్‌రెడ్డి, వేగూరు సర్పంచ్ అమరావతి, నేతలు బాల రవి, సుధాకర్, వెంకట్, పెద్ద ఎత్తున మహిళా నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

కోవూరు నియోజకవర్గంలో ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి మహిళల పట్ల అసభ్య పదజాలం తగదని పట్టణ తెలుగు యువత అధ్యక్షులు కాల శెట్టి వెంకట కిషోర్ అన్నారు.వైఎస్ఆర్ బస్టాండ్ సెంటర్‌లో నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి దిష్టిబొమ్మను మంగళవారం తెలుగు యువత, మహిళల ఆధ్వర్యంలో పెట్రోల్ పోసి దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో నల్లపురెడ్డి వంశస్తులకు ఎంతో మంచి పేరు ఉంది అటువంటి కుటుంబంలో రాజకీయ ప్రవేశం చేసి ఆరుసార్లుగా ఎమ్మెల్యేగా గెలుపొందిన ప్రసన్న కుమార్ రెడ్డికి ప్రస్తుత మహిళా శాసనసభ్యురాలపై అసభ్య పదజాలం తగదని ఆయన ప్రసన్న పై మండిపడ్డారు.

ప్రజాశక్తి-కావలి.

మహిళలను కించపరచడం, వాళ్లను వ్యక్తిగతంగా టార్గెట్ చేయటం వైసిపి నేతలకు పరిపాటిగా మారిందని ఇటువంటి నాయుకుల పై ప్రజలే తిరుగుబాటు చేసే రోజులు కూడా వచ్చే పరిస్థితి ఉందని గుండ్లపల్లి భరత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్రంలో అలజడులు సృష్టించి భయానక వాతావరణం కల్పిం చేందుకే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తాపత్రాయ పడుతుంద న్నారు. దానిలో భాగమే కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు నిదర్శనం అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి

కోవూరు శాసనసభ్యులు ప్రశాంత్ రెడ్డి పైన మాజీ శాసనసభ్యులు ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వాక్యాలు వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్పీ మాజీ చైర్మన్ పి.చెంచలబాబు యాదవ్ విమర్శించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకులకు మహిళలను అవమా నపరచడం ఆనవాయితీగా మారిందని గతంలో శాసనసభలో ఆనాటి వైసీపీ శాసనసభ్యులు అవమానకరంగా మాట్లా డటం నేడు ప్రశాంతమ్మ పైన తప్పుడు విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి ఆరు పర్యాయాలు శాసనసభ్యులుగా గెలిచి కోవూరు ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమాత్రం లేదన్నారు. శాసనసభ్యురాలుగా గెలిచిన ఒక్క సంవత్సరంలోనే వేమిరెడ్డి ప్రశాంతమ్మ కోవూరు నియోజవర్గ రూపు రేఖలనే మారుస్తూ ఎటువంటి అవినీతికి తావు లేకుండా కోవూరు నియోజకవర్గంలో పంట కాలువలను తమ సొంత నిధులతో మరమ్మతులు చేసి కొన్ని వేల ఎకరాల పంట సాగుకు స్వీకారం చుట్టామన్నారు. కోవూర్ సుగర్ ఫ్యాక్టరీని ఒక పరిశ్రమగా నగరంగా మార్చుటకు శ్రీకారం చుట్టారు. కోవూరు ప్రజలు రైతులు చేస్తున్న అభివృద్ధిని చూసి వారి దంపతులను అభినందనలు తెలుపు తున్నారన్నారు.

ప్రజాశక్తి-కావలి.

కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకొనేలా ఉన్నాయని ఒక మహిళా శాసనసభ్యురాలైన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై వ్యక్తిగత హననం చేయటం,కించపరిచే మాటలు మాట్లాడటం సిగ్గుచేటు అని కావలి మాజీ ఎం.ఎల్.ఏ. వంటేరు వేణుగోపాల రెడ్డి పేర్కొన్నారు. మన ఇంట్లో ఆడవాళ్ళు ఉన్నారు కదా వారిపై కూడా ఇలాంటి భాష మాట్లాడితే మీరు సహిస్తారా? అని వంటేరు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు ఎన్నిక లలో చిత్తు,చిత్తుగా ఓడించినా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు సిగ్గు రాలేదని మండిపడ్డారు.

పలుచోట్ల వైఎస్ఆర్ జయంతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:వైఎస్ఆర్ మరణం లేని మహనీయుడని తెలుగు ప్రజలకు చేసిన సేవలు స్థిరస్థాయిగా నిలిచిపోతాయని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు , మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ ఆదిశేషయ్య అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ బస్టాండ్ వద్ద వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య మాట్లాడారు. వైసిపి పట్టణ అధ్యక్షులు నాగులపాటి ప్రతాప్ రెడ్డి మాట్లాడారు.కార్యక్రమంలో అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, పెమ్మసాని ప్రసన్నలక్ష్మి,కొండా వెంకటేశ్వర్లు, పులిమి రమేష్ రెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో

తెలుగు ప్రజలకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరువలేను అని ఆరవీడు సర్పంచ్ సూరం ప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారంఆరవీడు గ్రామంలో వై యస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను సర్పంచ్ సూరం ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.

ప్రజాశక్తి-వింజమూరు :పట్టణ నందు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు అలాగే మండల పరిధిలోని అన్ని గ్రామాలలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు బాలకృష్ణారెడ్డి మాట్లాడారు.కార్యక్రమంలో రమేష్ రెడ్డి అంకిరెడ్డి రాజశేఖర్ కే రామారెడ్డి, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి:స్థానిక వెంగళరావునగర్ ఉదయగిరి రోడ్డులోని కీర్తిశేషులు ముఖ్య మంత్రి వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి కాంశ్య విగ్రహానికి మంగళవారం జిల్లా వైస్సార్.సీపీప్రధాన కార్య దర్శి నెల్లూరు వెంకటేశ్వర రెడ్డి ఆధ్వరంలో రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్సార్సీపీ 25 వ వార్డు నాయకులు సుధాకర్ రెడ్డి, బాలరాంరెడ్డి,దొరబాబు ,,మహేంద్ర జయకుమార్,సుందరయ్య, కొట్టయ్య, సాయి, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

కీర్తిశేషులు మహానేత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వైఎస్ రాజ శేఖర్ రెడ్డి జయంతి సంద ర్భంగా మంగళవారం కావలి పట్టణంలోని తహశీల్దార్ వారి కార్యాలయం ఎదురుగా ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంశ్య విగ్రహానికి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పూల మాలలేసి, ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కేక్ కటింగ్ చేసి, కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా పేదవారి కి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమం లో కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, జంపాని రాఘవులు, పందిటి కామరాజు, గంధం ప్రసన్నాంజనే యులు,నెల్లూరు వెంకటేశ్వర్లు రెడ్డి, గుడ్లూరు మాల్యాద్రి, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కావలిలో

ప్రజాశక్తి-ఎంఎస్‌పేట :మండలంలోని ఏఎస్పేటలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో కీర్తిశేషులు డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు మండల కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆత్మకూరు నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ సందాని భాషా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో మండలంలోని వైసిపి నాయకులు ఖాదర్, ముజీబ్, మారం వెంకటరమణయ్య,రమేష్, కార్యకర్తలు వంశీ, వెంకటరమణ, సుమన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట:బోగోలు లోని వైసిపి కార్యాలయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు ఆధ్వర్యంలో మండల నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. బోగోలు సెంటర్లోని వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద విలేకరులతో మాట్లాడారు.కార్యక్రమంలో పరి అంకుల్ అయ్యా, టి రమణయ్య, కీర్తన, మేకల సుజాత, తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి-మర్రిపాడు:మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వైసీపీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు వైస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగానివాళులర్పించారు.అనంతరం కేక్ కటింగ్ చేశారు.ఈ సందర్భంగా మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు మాట్లాడారు.కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సుబ్బిరెడ్డి, ఎంపిటీసీ అబ్దుల్లా, గంగినేని రవీంద్రబాబు, ప్రతాప్ రెడ్డి,బ్రహ్మానంద రెడ్డి, శ్రీనివాసులు యాదవ్, కేపీ నరసింహులు, శ్రీనివాసులుయాదవ్ తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి-దగదర్తి:వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను పార్టీ అభిమానులు కార్యకర్తలు మధ్యన నాయకులు వెలినేని మహేష్ నాయుడు పోలేపల్లి అనిల్ కుమార్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. కావలి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాలమేరకు తురిమెర్ల గ్రామ నాయకులు అల్లం చిన్న రమణయ్య సహకారంతో తురిమెర్ల గ్రామంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం భారీ కేకును కట్ చేసి మిఠాయిలు పంచారు.కార్యక్రమంలో శ్రీ పోలేపల్లి అనిల్ రెడ్డి, వరుణ్ రెడ్డి, తాళ్లూరు శేఖర్ నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం: ప్రతి ఇంటిలో దేవుడితో సమానంగా పూజించే వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి, వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పట్టణ కన్వీనర్ షేక్ షాహుల్ అన్నారు.బుచ్చిరెడ్డిపాలెం పట్టణం వైయస్సార్ సెంటర్ వద్ద పట్టణ కన్వీనర్, రూరల్ కన్వీనర్ ల ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని మంగళవారం నిర్వహించారు. మొదటగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

భవిష్యత్ కార్యాచరణకు దళితులంతా ఏకతాటిపైకి రావాలి

ప్రజాశక్తి-కావలి.

దళితుల సమస్యల పరిష్కారా నికి, భవిష్యత్తు కార్యాచరణ రూపకల్పనకు ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వర్గాలన్నీ ఒక తాటిపైకి రావాలని ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్య క్షులు బిక్షాలుమాదిగ పిలుపునిచ్చా రు. మంగళవారం స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో నిర్వహిం చిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన గుంటూరు జిల్లా, తాడేపల్లి వద్ద సి ఎస్ ఆర్ కళ్యాణ మండపం నందు ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారులతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి పద్మశ్రీ మందకష్ణ మాదిగ ముఖ్య అతిథిగాహాజరవుతారని తెలిపారు.



సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కావలి.

దేశవ్యాప్తంగా ఈనెల 9వ తేదీన జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ మంగళ వారం పట్టణంలోని ఒకటవ నంబర్ మస్టర్ పాయింట్ వద్ద మున్సిపల్ కార్మికులతో గేటు సమావేశం జరిగింది.ఈ సమా వేశంలో సిఐటియు నాయకులు ఆ సంఘం గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకమైన విధానాలను తీసుకొస్తుందన్నారు. ఎన్నో పోరాటాలుచేసిసాధించుకు న్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం సవరించి నాలుగు లేబర్.కోడ్‌లుగా తీసుకొచ్చిందన్నారు. వీటి వలన కార్మికులకు రక్షణ, పని భద్రత ఉండదని కార్మికులకు ఉన్నటువంటి హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరిస్తూ కార్మికులను వీధుల పాలు చేస్తుందని వీటికి వ్యతిరేకంగా ఈ నెల 9న దేశవ్యాప్తంగా సమ్మె జరుగుతుందని అన్నారు.కార్య క్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బి. మహేష్, ఎం. పుల్లయ్య, ఎం. భాస్కర్ మహిళా నాయకులు జ్యోతి, సునీత, శైలమ్మతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

పట్టాభిరామ్ మృతి విజ్ఞాన రంగానికి తీరని లోటు

ప్రజాశక్తి-కావలి.

:ప్రముఖ ఇంద్రజాలికులు,హిప్నోటిస్ట్, వ్యక్తిత్వ వికాస నిపుణులు బీవీ పట్టాభిరామ్ మరణం విజ్ఞానవంతమైన సమాజం కోరుకునే వారికి తీరనిలోటు అని కావలికి చెందిన మేజిషియన్, కళారత్న వి.మాధవ రావు పేర్కొన్నారు. రెడ్ క్రాస్, జన విజ్ఞానవేదిక, పట్టాభిరామ్అభిమా నులురెడ్ .క్రాస్.భవనంలోసంతాప సభ నిర్వహించారు. ఈకార్యక్రమం లోపాల్గొన్న మాధవరావు మాట్లాడు తూ, పట్టాభిరామ్ మేజిషియ న్ , హిప్నోటిస్ట్, వ్యక్తిత్వ వికాస నిపుణులుగా మాత్రమే కాక రచయితగా రాణించారని అన్నారు.కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, రొటేరియన్ నల్లూరి రవికుమార్, రెడ్ క్రాస్ కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు, టీం సేవియర్స్ ప్రణీత్, జన విజ్ఞాన వేదిక సభ్యులు కల్లయ్య, టీవీయన్ ప్రకాశరావు, రెడ్ క్రాస్ జీవితసభ్యులు బాలు, మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఇద్దరు నేత్రదానం

ప్రజాశక్తి-కావలి

కావలి పురపాలక పరిధిలోని చౌదరిపాలెం గ్రామానికి చెందిన కొంపల్లి వెంకటేశ్వర్లు (78) ఆకస్మికంగా మరణించగా, విశ్రాంత ఉపాధ్యాయులు అంజయ్య ప్రేరణతో వారి కుమారుడు రామకృష్ణ, కుమార్తె పద్మావతి వారి నేత్రాలను దానం చేశారు. కావలిపట్టణంపాతవూరు కు చెందిన కుట్టుబోయిన శ్రీనివాసులు (72) స్వల్ప అనారోగ్యంతో మరణించగా, రెడ్ క్రాస్ జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి ప్రేరణతో వారి భార్య వరలక్ష్మి, కుమారుడు రఘుబాబు, కుమార్తె రాధ నేత్రదానం చేశారు.

తాటికొండ నవీన్ 54వ రక్తదానం

ప్రజాశక్తి-కావలి.

సాయిపేట మాజీ సర్పంచ్, భీమవరప్పాడు మాజీ పి.ఏ.సి. ఎస్ అధ్యక్షులు, నెల్లూరు జిల్లా టెలికాం సలహా సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కొండాపురం మండలం మాజీ కన్వీనర్ తాటికొండ రామమూర్తి 4వ వర్ధంతి సందర్భంగా మంగళవారం వారి కుమారుడు కొండాపురం మండలం రెడ్‌క్రాస్ కన్వీనర్, లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ నవీన్ కావలి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో 54వసారి రక్తదానం చేశారు.. ఈ సందర్భంగా కావలి రెడ్ క్రాస్ చైర్మన్ రవిప్రకాష్ మాట్లాడారు.కార్యక్రమంలో జయ ఉష స్కూల్ కరస్పాండెంట్ వెంకట్రావు, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

బిఎల్‌ఒలకు శిక్షణ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

:తహశీల్దార్ కే అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బి ఎల్ ఓలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో అనిల్ మాట్లాడుతూ... ఈసీఐ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 115 ఆత్మకూరు నియోజకవర్గంలో ఎస్ పేట నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, తెలిపారు.



సిఎం సహాయ నిధి అందజేత

ప్రజాశక్తి-కావలి

కావలి ఎమ్మెల్యేదగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం ముగ్గురు లబ్ధిదా రులకు ఏడు లక్షల రూపాయల ఎల్.ఓ.సి.ని లబ్ధిదారులకు అందించడం జరిగింది. కావలి నియోజకవర్గం లో ఇటీవల అనారోగ్యపాలైన బోగోలు మండలంలోని జక్కేపల్లి గూడూరు గ్రామానికి చెందిన దావులూరి ఉమాదేవికి 1 లక్ష రూపాయలు, దగదర్తి మండ లంలోని తడకలూరు గ్రామా నికి చెందినపేట. శివరామయ్యకి 3.లక్షల 50 వేల రూపాయలు మరియు కావలి పట్టణానికి చెందిన తాడిపత్రి రాధికకి 2. లక్షల 50 వేల రూపాయలు ఎల్.ఓ.సి లను ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి మంజూరు చేశారు.